7



**విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం**

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 17 ఆగస్టు 2025 పేజీలు : 10



# విద్య, వైద్యరంగాలకు ప్రాధాన్యం

7లో

ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



## మూడు రంగుల విద్యుత్ కాంతులో సాగర్ ప్రాజెక్టు

2లో

2లో



## మునుగోడు కోసం కాదు... కాంట్రాక్టు బిల్లుల కోసమే రాజీనామా డ్రామాలాట...

ఇప్పటివరకు మునుగోడు ను అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ మాత్రమే
మళ్లీ ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారు
రాజగోపాల్ రెడ్డి పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విసుర్లు...

## శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

**హాలియా,ఆగస్టు16(ప్రజా జ్యోతి) :** నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కి నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకృష్ణుడి ప్రతిమను అందజేసి శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించినట్లుగా ప్రశాంతమైన మనసుతో సవాళ్లను ఎదుర్కొనే ధైర్యాన్ని స్థైర్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ పొందాలని కోరుకుంటూ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.



## దున్నపోతుల గండి లిఫ్ట్‌ని పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**దామరచర్ల, ఆగస్టు 16,(ప్రజాజ్యోతి):** అడవిదేవులపల్లి మండలం లోని బాలెంపల్లి, చిట్యాల గ్రామాలలో ఆంజనేయ స్వామి వారి వార్షికోత్సవ కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) హాజరయ్యారు. దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. అనంతరం దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు. ఇటీవల...మిగతా 2లో





# మునుగోడు కోసం కాదు...కాంట్రాక్టు బిల్లుల కోసమే రాజీనామా డ్రామాలాట...

**గతంలో 18 వేల కోట్ల కాంట్రాక్ట్ కోసం రాజీనామా**

**ఇప్పుడు ఆ బిల్లుల కోసం మరో మారు రాజీనామా డ్రామా...**

**బిల్లుల కోసం అంటే ప్రజలు చీదరించుకుంటారని మంత్రి పదవి కోసం అంటూ డ్రామా**

**సుశీలమ్మ ఫౌండేషన్ కు నిధులు ఎక్కడివని నిలదీసిన ప్రభాకర్ రెడ్డి**

**రాజీ డ్రామాలొద్దు మునుగోడు కు నిధులు తెచ్చి అభివృద్ధి చెయ్**

**ఇప్పటివరకు మునుగోడు ను అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ మాత్రమే**

**మళ్లీ ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారు**

**రాజగోపాల్ రెడ్డి పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విసర్లు...**

సంస్థాన్ నారాయణపురం,

ఆగస్టు 16, (ప్రజాజ్యోతి) : కాంట్రాక్టుల కోసమే కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా, మంత్రి పదవి డ్రామా లాడుతున్నాడని మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంట్రాక్టు నిధుల కోసం అంటే ప్రజలు చీదరించుకుంటారనే భయంతో మంత్రి పదవి కోసం రాజీనామా అంటూ కొత్త డ్రామాలకు తెరతీసాడని ఎద్దేవా చేశారు. మునుగోడు అభివృద్ధి కోసం మంత్రి పదవిని అడగడం లేదని గతంలో బిజెపి ఇచ్చిన 18 వేల కోట్ల కాంట్రాక్టు బిల్లుల కోసమే మరో మారు రాజీనామా, మంత్రి పదవి డ్రామాలు ఆడుతున్నాడని ధ్వజమెత్తారు. సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామంలో శనివారం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. గతంలో 18 వేల కోట్ల కాంట్రాక్టు కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని దుష్ట బుద్ధితో రాజీనామా చేసి ఉప ఎన్నికలను తెచ్చారని ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు. ఆ ఉప ఎన్నికల్లో ప్రజలు రాజగోపాల్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పారన్నారు. 18 వేల కోట్ల కాంట్రాక్ట్ ను దక్కించుకున్న రాజగోపాల్ రెడ్డి మళ్ళీ కాంగ్రెస్ లోకి వచ్చి మునుగోడు ప్రజలపై ప్రేమ ఉన్నట్లు నాటకాలు ఆడుతున్నాడన్నారు. బిజెపి నుంచి మళ్లీ కాంగ్రెస్ లోకి రావడంతో ఆ 18 వేల కోట్ల కాంట్రాక్టు డబ్బులను బిజెపి నిలిపి వేసిందని తెలిసిందన్నారు. బిజెపి నిలిపివేసిన కాంట్రాక్టు డబ్బుల కోసమే మళ్లీ రాజీనామా డ్రామాలను మొదలుపెట్టాడని ఎద్దేవా చేశారు. నిజంగా మంత్రి పదవి కోసమైతే అధిష్టానాన్ని అంతర్గతంగా అడుగుతారు కానీ బహిరంగంగా సభలలో సమావేశాలలో పదవి కోసం డ్రామాలు ఆడరని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నావు ఇప్పుడు నీ ప్రభుత్వమే ఉంది కదా నిధులు ఎందుకు తెచ్చి అభివృద్ధి చేయడం లేదని నిలదీశారు. ఐదేళ్లు ఎంపీగా మూడున్నర ఏండ్లు ఎమ్మెల్సీగా నాలుగేళ్లు ఒకసారి ఎమ్మెల్యేగా మరో రెండేళ్ల నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఈ 14 ఏళ్లలో ఈ ప్రాంతానికి ఒక్క రూపాయి నిధులైన తెచ్చావా అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిది ఒక బాట, మంత్రులది మరో మాట, ఇక్కడ రాజగోపాల్ రెడ్డి ది కాంట్రాక్టుల బాటని ఎద్దేవా చేశారు. సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఏవో పనులు చేస్తున్నట్లు ప్రచారం ప్రచారం చేసుకుంటున్నా మీరు ఆ నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో చెప్పగలవా అని ప్రశ్నించారు. రోడ్ల మంత్రిగా ఉన్న మీ అన్నను ఏనాడైనా మునుగోడు నియోజకవర్గం అని నిలదీశారు. మునుగోడు ప్రజలు ఇచ్చిన ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని కాంట్రాక్టర్లను తెచ్చుకోవడానికి మంత్రి పదవి డ్రామాలు, రాజీనామా డ్రామాలు ఆడుతున్నారని వాటిని ప్రజలు గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, నాయకులు జక్కిడి ధన్వంత రెడ్డి, చిలువేరు కృష్ణయ్య, నరసింహ నాయక్, మురిదొడ్డి జంగయ్య, మరుదొడ్డి అంజయ్య, రాచకొండ గిరిబాబు, రవీందర్, కడ్తాల కిషన్, గాలయ్య పాల్గొన్నారు.

# ఆంజనేయుడికి మొక్కి... దున్నపోతుల గండి లిఫ్ట్ ని పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





(మొదటి పేజీ తరువాయి)

కురిసిన భారీ వర్షాలు, నదిలో పోటెత్తిన వరద ప్రవాహంతో లిఫ్ట్ పనులు నీట మునిగి నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ ప్రత్యేక శ్రద్ధతో యుద్ధ ప్రాతిపదికన నీటిని తొలగించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్, మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి, నాగు నాయక్, హనుమ దస్రు నక్క వెంకటేశ్వర్లు కాశయ్య బండి నాగేశ్వరరావు,సిద్దు నాయక్,కోటిరెడ్డి, మోతిలాల్, అజయ్, శ్రీను, కొర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు రంగుల విద్యుత్ కాంతులో సాగర్ ప్రాజెక్టు

**పాల పొంగుల కృష్ణమ్మ అద్భుత దృశ్యాలను తిలకిస్తున్న పర్యాటకులు**

**ప్రాజెక్టుకు భారీగా కొనసాగుతున్న వరద ఉధృతి**


**22 గేట్ల ద్వారా నీటి విడుదల**

**ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పర్యాటకుల సందడి**

నాగార్జునసాగర్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి భారీగా వరద నీది కొనసాగుతుంది, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 199544, క్యూసెక్కుల నీరు దిగవనున్న సాగర్ ప్రాజెక్టు విడుదలవుత ంది,శనివారం సాయంత్రానికి శ్రీశైలం ప్రాజెక్టు ప్రధాన రేడియల్ 5 క్రస్ట్ గేట్లు,పది అడుగుల మేర ఎత్తి 1,33,720 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది,శనివారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు ఇన్ ఫ్లో 199,544,క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,ప్రాజెక్టు నుంచి దిగువకు 212,723,లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది,ప్రాజెక్టు 22 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర తెరిసి దిగివకు విడుదల చేస్తున్నారు, ఈ సందర్భంగా కృష్ణానది అందాలను చూసి తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు భారీగా తరలివచ్చారు,ఈ సందర్భంగా సాగర్ పరిసరాలన్నీ పర్యాటకులతో కిటకిటలాడాయి.కృష్ణానది సోయగాలు చూసేందుకు వచ్చిన





పర్యాటకులు ప్రాజెక్టుకు,మూడు రంగుల జాతీయ జెండా రూపంలో విద్యుత్ కాంతు పర్యాటకులకు కనువిందు చేశాయి,సాగర్ ప్రాజెక్టుతో పాటు ప్రధాన పర్యాటక కేంద్రాలను చూసి తిలకించారు,కృష్ణమ్మ ఒడిలో లాంచీ ప్రయాణం చేసి పర్యాటకులు వారి మధురమైన అనుభూతి పెంపొందారు, నాగార్జునసాగర్ డౌన్ పార్క్ నుంచి నాగార్జున కొండకు పర్యాటకులను తీసుకువెళ్లే తెలంగాణ టూరిజం శాఖ లాంచీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. అంతేకాక ంండా, కృష్ణానది మధ్యలో నాగార్జునకొండపై మ్యూజియం పర్యాటకులకు మరింత ఉల్లాసం ని నింపింది,ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖ అత్యంత వైభవంగా నిర్మించిన బుద్ధవనం ను పర్యాటకులు సందర్శించారు,బుద్ధ వనంలో బుద్ధిని స్తూపం,పాదాలు,ధ్యాన మందిరం చూసి పర్యాటకులు సంబరపడ్డారు,ఇదే కాకుండా ,ఎత్తిపోతల వాటర్ ఫాల్స్, అనుపువంటి,పర్యాట కేంద్రాల వద్ద టూరిస్టులు సందడి చేశారు.

# జర్నలిస్ట్ ల సమస్య లు పరిష్కరించాలి

భువనగిరి,ఆగస్ట్ 16

(ప్రజజ్యోతి)భువనగిరి పట్టణం లో ని స్థానిక ఎస్వి,హెూటల్ లో ఎంజేఫ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశం లో సీనియర్ జర్నలిస్ట్ అఖిల్ పాషా,హమీద్ పాషా ఇబ్రహీం షానూర్ పాల్గొని జిల్లా లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు. మరియు వారి సమస్యల,గురించి మాట్లాడడం జరిగింది.వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారన్నారు.ఈ సమావేశంలో జర్నలిస్టులు ఇంతియాజ్,బురహన్ షూజావోద్దీన్,ఇస్తీయాక్,సిరిల్ రెహమాన్,ఫెరోజ్, మిస్బా సలాఉద్దీన్,జంగిర్,షాబుద్దీన్ పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

వలిగొండ ఆగస్టు 16 ప్రజా జ్యోతి



అర్హులైన ప్రతి పేదవారికి ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తుందని స్థానిక శాసనసభ్యులకు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో ఆహార భద్రత పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులతో పాటు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద మండల పరిధిలో 52 మంది వితంతువులకు చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వలిగొండ మండల పరిధిలో దాదాపు 3000మందికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని. గత కేసీఆర్ ప్రభుత్వం 10ఎండ్లలో ఏ ఒక్కరికి ఒక్క రేషన్ కార్డు ఇయ్యలేదని అన్నారు.నాడు వైయస్.అర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని అన్నారు.దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దొడ్డు బియ్యంకి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అయినా అప్పులు కట్టుకుంటూ అన్ని అభివృద్ధి పనులు, అన్ని పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, మండల తహసిల్దార్ జి దశరథ, మండల అభివృద్ధి పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ పల్లవి రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రెడ్డి, ఐలాపురం నాగేష్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, సబ్ ఇన్స్పెక్టర్స్ వి.యుగంధర్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు





భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శనివారం రోజున శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు గోపికల వేషధారణలో కనుల విందుగా కనిపించారు. అలాగే పాఠశాలలో ఉట్లు కొట్టారు. అనంతరం సాంస్కృతిక నృత్యాలు చేసి సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి ఉపాధ్యాయ బృందం కళావతి, ఉమా, అర్చిత, కుసుమాంజలి, స్పందన, సంధ్యారాణి, స్వప్న, భానుచంద్రిక, పావని, సంతోష, మేఘమాల, దీపన, శిల్ప,పూజ,నందిని, అంజలి, రమ్య, కీర్తన తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఉచిత సైకిల్ పంపిణీ

మునుగోడు, ఆగస్టు 16,( ప్రజా జ్యోతి)

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, మునుగోడు మండలంలోని నిరుపేద విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8 మంది పేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం నీకి లయన్ క్లబ్ ప్రెసిడెంట్ నారబోయిన రవి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత విద్యలో మరియు దూర ప్రాంతాల నుండి కాలినడకన వస్తున్న విద్యార్థులకుఈ సైకిళ్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ సెక్రటరీ పాలకూరి నర్సింహా, ట్రెజరర్ లయన్ మిర్యాల వెంకటేశం, 1వ వైస్ ప్రెసిడెంట్ మిర్యాల వెంకటేశ్వర్లు, 2వ వైస్ ప్రెసిడెంట్ అనంత స్వామి గౌడ్, లయన్ మిర్యాల శ్రీనివాస్, లయన్ నారబోయిన సుధాకర్, కుమార స్వామి, లయన్ మిర్యాల



మధుకర్, లయన్ కొంగరి కృపానందం మరియు పాఠశాల హెడ్మాస్టర్ అశోక్, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, అంబటి తదితరులు పాల్గొన్నారు

# శాస్త్రోక్తంగా నల్లపోచమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రం పోచమ్మవాడలోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం వేడుకలు శనివారం రోజున శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం,శ్రీ నల్ల పోచమ్మ దేవి అభిషేకం, దైవ యజ్ఞం, మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కట్కూరి పాండురంగం గౌడ్ గౌరవాధ్యక్షులు కోయడ నరసింహ గౌడ్,గునిగంటి మల్లేష్ గౌడ్, తండా వెంకటేష్ గౌడ్ ఉపాధ్యక్షులు డబ్బికా సాయిష్, భోగచంద్రశేఖర్, మంగళపల్లి రాజా రమేష్ ప్రధాన కార్యదర్శి బుడుగు లింగం గౌడ్ కోశాధికారి మాటూరి రామకృష్ణ, బుడిగే బాబు గౌడ్, శెట్టి శ్రీనివాస్, కీర్తి భాస్కర్, కుక్క కుమార్ భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్ ప్లేట్లు పంపిణీ

మునుగోడు ఆగస్ట్ 16,( ప్రజా జ్యోతి )

మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి కావలసిన 60 ప్లేట్లను, బుక్స్ గాను మరియు జెడ్పిఎస్ఎస్ స్కూల్ కు 10000 రూపాయలు డొనేషన్ చేశారు మానవత దృక్పథంతో గోలి అనిల్ విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులకు సేవ చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో. వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ విజయేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన ఎన్నారై రాజిరెడ్డి

ప్రథమ, ద్వితీయ శ్రేణి విద్యార్థులకు ఎన్నారై రాజిరెడ్డి ప్రోత్సాహక, బహుమతులు అందజేత

ఆలేరు, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు దేశభక్తి గీతాలతో దేశవాళీ తీరులో గ్రామంలో కలియతిరిగారు. ఈ సందర్భంగా పాఠశాల శ్రేయోభిలాషి, ఎన్ఆర్ఐ కట్ట రాజి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పదోతరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైన విద్యార్థులు గజరాజు ప్రణయ్‌కి పది వేలు, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణుడైన మహంకాళి ఉదయ్‌కి ఐదు వేల నగదు, బహుమతులు అందజేశారు. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, మరింత శ్రద్ధతో చదువుకోవాలని ప్రోత్సహించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి మాట్లాడుతూ పాఠశాలలో ఇటీవల చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇటీవల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అందజేసిన షూనను అన్ని విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కుమార్, శ్రీనివాసు, కుమారస్వామి, ఖాజా అలీ, లింగయ్య గార్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# అమరులను యాదిచేసుకుని హక్కుల కోసం పోరాటాలు చేస్తాం

**ఆలేరు, ఆగష్టు 16(ప్రజా జ్యోతి):**



అమరుల పోరాటాలను యాది చేసుకొని, హక్కుల కోసం పోరాటాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు దూపాటి వెంకటేష్, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు మొరిగాడి చంద్రశేఖర్ లు అన్నారు. శనివారం ఆలేరు ని గౌడ సంఘం ఆవరణలో కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరుల యాదిలో గీతన్నల చైతన్య సభ జరిగింది. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన సూదగాని ఎట్టయ్య, మొరిగాడి యాదగిరి, బండి బాలరాజులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మోరిగాడి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ అమరుల స్ఫూర్తితో గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు. ప్రమాదాల్లో మృతి చెందిన 710 మంది గీత కార్మికులకు రావలసిన రూ. 12 కోట్లు ఇప్పటికీ ప్రభుత్వం ఇవ్వలేదు. వెంటనే నిధులు కేటాయించాలి అన్నారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెన్షన్‌ను ఐదు వేలకు పెంచాలి, కాటమయ్య రక్షణ కవచాలు అందించాలని, ప్రతి కార్మికుడికి మోపెడ్ వాహనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, కార్యదర్శి మిట్ట శంకరయ్య, సూదగాని సత్యరాజయ్య, నల్లమాస తులసయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మార్పు దిశగా మునుగోడు....

## కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆలోచనలకు ఆచరణ మొదలైంది



## అభివృద్ధిలో స్థానిక నాయకులు భాగస్వామ్యం కావాలని పిలుపుకు భారీ స్పందన

## మన బడులు మనమే అభివృద్ధి చేసుకోవాలన్న ఆశయానికి ముందుకొస్తున్న నాయకులు

**మునుగోడు, ఆగస్టు, 16, (ప్రజా జ్యోతి )న్యూస్..**

మునుగోడు మండలం లోని చోల్లెడు గ్రామానికి చెందిన వంగూరు అశోక్ యాదవ్ ప్రభుత్వ బడుల అభివృద్ధికి తన వంతు సహా యంగా 1,00,000 రూపాయల విరాళం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్థం కృష్ణవేణికి నివాళులు - మాజీ జెడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య



నార్కట్ పల్లి, ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి) మండల కేంద్రానికి చెందిన అర్థం సత్యనారాయణ సతీమణి అర్థం కృష్ణవేణి దశదినకర్మలో నార్కట్పల్లి మాజీ జెడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట పాల్వాయి భాస్కరరావు, నీల సోమయ్య, జనిగా ఐలయ్య పాల్గొన్నారు.

# గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆలేరు, ఆగష్టు 16(ప్రజా జ్యోతి):**



ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో శనివారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గూమిలి సునీత మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి, జన్మదిన కానుకగా పూలచెట్టు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పొరెడ్డి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు బేతి రాములు, జింకల రామకృష్ణ యాదవ్, కందుల శ్రీకాంత్, సారాబు సంతోష్ గుప్తా, బీదని బాలరాజు, కూతటి అంజన్ కుమార్, జూకంటి చిన్న ఉప్పలయ్య, ఎండి ఫయాజ్, గంగాదారి సుదీర్, ఏలుగల శివ, కొండా చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయం కోసం కృషి చేయాలి

**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 16, (ప్రజాజ్యోతి) : బడుగు బలహీన వర్గాల ప్రజలు అంబేద్కర్ ఆశయ సాధన కోసం పోరాడాలని ధర్మసమాజ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విషాదరన్ మహారాజ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామంలో శనివారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విషాదరన్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగంలో ఎన్నో హక్కులను కల్పించారన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని తమ హక్కుల కోసం నిలదీయాలన్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను సాధించడానికి దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాదులో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏర్పాటు చేశాడన్నారు. పేద ప్రజల కోసం నాడు అనేక సంక్షేమ పథకాలను



ప్రవేశపెట్టాడన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుర్వి యాదయ్య గౌడ్, స్థానిక అంబేద్కర్ సంఘం సభ్యులు రవీందర్, కిషన్, కిరణ్, గాలయ్య, రాజేందర్, స్వామి, శంకర్, యాదగిరి, గ్రామ ప్రజల పాల్గొన్నారు.

# టేకులసోమారం గ్రామ పంచాయతీ 5 ఏండ్ల ప్రగతి నివేదిక పుస్తకావిష్కరణ చేసిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ ఆగస్టు 16(ప్రజాజ్యోతి న్యూస్)**

టేకులసోమారం గ్రామ అభివృద్ధి కార్యక్రమాల పుస్తకాలను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శనివారం హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టేకులసోమారం గ్రామాన్ని మాజీ ఎమ్మెల్యే సహకరించకున్నా తన సొంత నిధులతో అన్నిరకాల అభివృద్ధి చేశారని చేగూరి మల్లేశంను అభినందించారు. గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. మనది ప్రజా ప్రభుత్వం అని అన్నివర్గాల వారికి ప్రతి పథకం అందేలా కిందిస్థాయిలో కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆకుమర్తి వెంకటేశ్వర్లు ఎన్నిక

**మిర్యాలగూడ, ఆగస్టు 16,( ప్రజాజ్యోతి ):**



దీ రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మిర్యాలగూడ నూతన అధ్యక్షుడిగా ఆకుమర్తి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మిర్యాలగూడ మండలం భాదలాపురంలోని వి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. పాత కమిటీ రద్దయిన నేపథ్యంలో నూతన కమిటీ లో ముందుగా అధ్యక్షుడిని మాత్రమే ఎన్నుకున్నారు పూర్తి కమిటీని మరో నెల తర్వాత



ఎన్నుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ మీడియేటర్లు తమ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సీనియర్ మీడియేటర్ చిలుముల లక్ష్మీనరసింహ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిపోయిందని, నాటినుండి నేటి వరకు కోలుకునే పరిస్థితి లేదన్నారు. ఇదే వృత్తిని నమ్ముకున్న మీడి యేటర్లు భూముల అమ్మకాలు లేక పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. దీనికి తోడు విపరీతమైన పోటీ ఉండటంతో మీడి యేటర్ల మధ్య అనేక ఘర్షణలు ఉంటున్నాయన్నారు. ఎవరైనా అసోసియేషన్ సభ్యుడికి ఆపద వస్తే అసోసియేషన్ సభ్యులంతా తమకు తోచిన సహాయ సహకారాలు అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం నుండి అర్హులైన అసోసియేషన్ సభ్యులకు ఇండ్ల స్థలాలు అందజేయాలని, ఈఎస్ఐ కార్డులు అందజేసి ఆరోగ్య భద్రత కల్పించాలని, ఈ విషయంలో అసోసియేషన్ బాధ్యులు చొరవ చూపాలని కోరారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో కూడా తాను అధ్యక్షుడిగా పనిచేశానని ఎవరికి ఆపద వచ్చినా అండగా నిలిచానన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధికి, ప్రభుత్వానికి అసోసియేషన్ సభ్యుల సమస్యలను వివరించి పరిష్కరించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. మీడియేటర్లు పోటీ తత్వంతో కాకుండా స్నేహ పూర్వకంగా వ్యాపారం నిర్వహించుకోవాలని కోరారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వెంకటేశ్వర్లను పలువురు సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాసుల సత్యం, ఎండి సాజిద్, హరి, అబ్దుల్ మోయిజ్, ఎండి షరీఫ్, శంబయ్య, చారి, చేతక్ బాబా హాయ్, ఎండి అన్వర్ పాషా, మన్సూర్ అలీ, దైదపద్మారెడ్డి, మీసాల గోవింద్ రెడ్డి, బాలు నాయక్ పుట్టపాక శ్రీను, తలకొప్పుల సైదులు, కందుల శ్రీను, కూర సైదులు, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యం పనులపై నిర్లక్ష్యం తగదు



**నిడమనూరు ,ఆగస్టు 16(ప్రజాజ్యోతి):**

గ్రామాల్లో పారిశుధ్యం పనులపై అధికారలు నిర్లక్ష్యం చేయడం తగదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చినపాక లక్ష్మీ నారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ కాలనీలో సీపీఎం పార్టీ ఆద్వర్యంలో గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలపై తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీదులు, మురుగు కాలువలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పాలన పడక వేసిందని విమర్శించారు. వీదుల్లో మురుగు నీరు నిల్వకుండా, మురుగు కాలువల్లో మట్టి తీసీ బ్లీచింగ్ పౌడర్ చాల్లాలని, మిషన్ భగీరథ నీరు ప్రతి రోజు వచ్చే. విదంగద తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం పార్టీ నిత్యం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో త్రిపురారం సీపీఎం మండల కార్యదర్శి దైద శ్రీను, యాదయ్య, రామలమ్మ, లింగమ్మ, మొగులమ్మ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో నేతాజీ యువజన సంఘం సాయం

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం తరుపున ఇటీవల పోచంపల్లి వాస్తవ్యులు బింగి బాలరాజ్ దంపతులు అనారోగ్యంతో మృతి చెందగా వారి పిల్లల పేరుమీద పదివేల రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న చేరాల హిందూజా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు గుణిగంటి రమేష్ గౌడ్ ఉపాధ్యక్షులు వేముల పాండు కుడికాల రామ్ నరసింహ ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ కోశాధికారి వంగూరి రాజు సహాయ కార్యదర్శి వంగూరి పాండు గోనిగంటి వెంకటేష్ గౌడ్ ముప్పిడి శ్రీనివాస్ క్రీడల కార్యదర్శి శెట్టి నాగరాజు క్రీడల సహాయ కార్యదర్శి వంగూరి శేఖర్ మన్నెం ప్రసాద్ సంస్కృతి కార్యదర్శి కీర్తి సంజీవ తన్నీరు ధీరజ్ గౌడ్ శేఖర్ శ్రీను సాయి మణిశంకర్ సాయి ప్రకాష్ చరణ్ సిద్దు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అర్ధం కృష్ణ వేణి జ్ఞాపకార్థంగా అన్నదానం

**నార్కట్ పల్లి, ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి ):**



ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన అర్ధం కృష్ణవేణి, వారి జ్ఞాపకార్థంగా వారి భర్త అర్ధం సత్యనారాయణ, కొడుకు కూతురు కలిసి బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 352 రోజున అన్నదానం చేయడం జరిగింది. పలు రకాల రుచికరమైన వంటలతో అమ్మను స్మరిస్తూ 100మందిని ఆకలి తీర్చుటా చాలా మనశాంతి కలిగింది, వారి కుమారుడు అర్ధం నాగరాజు మట్లడుతూ మా అమ్మ ఎంతో కష్టపడి మమ్మల్ని ని ఇంత పెద్ద ప్రయోజకులని చేసింది, అకాలంగా మా మధ్య నుండి దూరం అయిన మా మదిలో ఎల్లకాలం ఉంటాది. ఈ మనం స్వచ్ఛంద సంస్థ కూడా ఎవరు వచ్చిన రాకున్నా ప్రతిరోజు 100మంది ఆకలి తీర్చటం గొప్ప విషయం అని తెలిపారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఆకట్టుకున్న చిన్నారుల కృష్ణుడు, గోపికల వేషధారణ**

**గ్రామాల్లో ఉట్ల సంబురం**

గరిడేపల్లి,ఆగస్టు 16,(ప్రజా జ్యోతి): శనివారం సూర్యపేట జిల్లా గరిడేపల్లి మండల వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా భక్తులు కృష్ణమందిరానికి చేరుకొని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. శ్రీకృష్ణుడికి డోలారోహణము, శ్రీకృష్ణతులాభారం నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలతో పూజలకు హాజరయ్యారు. నూకల రాంరెడ్డి కుమారుడు గగన్ రెడ్డి,కుమార్తె అనన్య,నూకల గోపిరెడ్డి కుమార్తె ఆరాధ్య చిన్నారులు కృష్ణుడు,గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. సాయంత్రం పల్లెపల్లెనా వీధివీధిన ఉట్లు కొట్టే కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాలు పంచుకున్నారు.



# వస సాగుకు అరుదైన గౌరవం

**పాలక వీడు, ఆగష్ఠ 16(ప్రజా జ్యోతి):**

పాలకవీడు మండలం బెట్టగూడెం గ్రామానికి చెందిన కందుకూరి నాగిరెడ్డి హైదరాబాదులో లార్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ప్రొఫెసర్ గా ఉద్యోగం చేస్తూ గత ఇరువది సంవత్సరాలుగా తనకున్న 9 ఎకరాల పొలంలో వస ని సాగు చేస్తూ, వస నర్సరీ, సాగు మరియు నూర్పిడి విషయాలలో కొత్త పద్ధతులను కనుక్కున్నారు .రాష్ట్రవ్యాప్తంగా వస సాగు చేసే రైతులకు సలహాలు,సూచనలు, అవగాహన కల్పిస్తూ పేరు తెచ్చుకున్నారు. నాగిరెడ్డి సేవలను గుర్తించిన జాతీయ ఔషధ మొక్కల బోర్డు ఆర్సీఎఫ్సీఎస్ సిఫారసు తో కేంద్ర ఆయుష్ విభాగం నుంచి డిల్లీ ఎర్రకోటలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల లో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనవలసిందిగా అరుదైన అవకాశం దక్కింది. నాగిరెడ్డి దంపతులు ఇద్దరికీ డిల్లీలో నాలుగు రోజుల పాటు వసతి సౌకర్యం కల్పించారు.





# 255 సర్వే నెంబర్ భూములను కాపాడండి

### పోలీస్ బెటాలియన్ కు మా భూములు ఇవ్వకుండా చూడాలి

### బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటుంది

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి 255 సర్వే భూ రైతుల వినతి

**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 16, (ప్రజాజ్యోతి) : గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ప్రభుత్వ భూముల పట్టాలు పంచితే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని లాక్కుంటున్నదని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన 255 సర్వే నెంబరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వచ్చిన సందర్భంగా 255 సర్వే భూ బాధితులు వినతిపత్రం అందజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో తమకు ఈ 255 సర్వే నెంబర్ భూమిలో భూపట్టాలు వచ్చాయన్నారు. గత 70 ఏళ్లుగా ఈ ప్రభుత్వ భూమిలో రైతులు సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ఈ భూములకు మీరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సర్వే నిర్వహించి పట్టాలి ఇప్పించడానికి సిఫారసు చేశారన్నారు. ఆ సమయంలో కొందరికి పట్టాలు వచ్చాయన్నారు. సాధారణ ఎన్నికలు రావడం వల్ల మరికొందరికి పట్టాలు రాలేదని ఇంతలోనే ప్రభుత్వం మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన



కాంగ్రెస్ ప్రభుత్వంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తమ భూములను పోలీస్ బెటాలియన్ కు ఇవ్వడానికి సిఫారసు చేశాడని ఆరోపించారు. దీనితో తమ కు రావలసిన మరికొన్ని పట్టాదారు పాసుబుక్కులు అధికారులు ఇవ్వడం లేదని, మీ భూములు ప్రభుత్వం తీసుకుంటుందంటూ రైతులను భయాందోళనలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తమకు భూపట్టాలు ఇప్పించాలని, పోలీస్ బెటాలియన్ కు తమ భూములను కేటాయించకుండా చూడాలని రైతులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని కోరారు. దీనికి స్పందించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పేదలకు అండగా నిలబడుతుందని, మీకోసం ఎంతవరకైనా పోరాడుదామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ, నాయకులు జక్కిడి ధన్వంత రెడ్డి, తెలంగాణ బిక్షం, జక్కడి యాదిరెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, చిలువేరు ముత్యాలు, చిలువేరు కృష్ణయ్య, సోమన బోయిన చంద్రశేఖర్ యాదవ్, నరసింహ నాయక్, చిలువేరు జంగయ్య, ఎడ్ల సత్తయ్య, చిలువేరు వెంకులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఇటీవల ప్రజాజ్యోతి విలేఖరి సిలివేరు వీరేశం తండ్రి నరసింహ మరణించడంతో అతనిని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

# పల్లె జంగారెడ్డి ఆశయ సాధనకు కృషి

### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 16, (ప్రజాజ్యోతి) : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పల్లె జంగారెడ్డి ఆశయ సాధన కోసం సిపిఐ కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండలం లింగంవారి గూడెం గ్రామంలో శనివారం అమరజీవి పల్లె జంగారెడ్డి ఐదవ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఆయన స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పల్లె జంగారెడ్డి ప్రజలను సమీకరించి పోరాడరన్నారు. అనంతరం సిపిఐ పార్టీలో చేరి పేదల కోసం నిరంతరం పోరాటం చేశాడని తెలిపారు. సర్వేల్ గ్రామ ఉప సర్పంచ్ గా సిపిఐ నాయకుడిగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ఆయన ఆశయాల కోసం పార్టీ కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, నాయకులు సుర్వి నరసింహ, వీరమల్ల యాదయ్య, మంచాల సైదులు, మంచాల జంగయ్య, పొట్ట శంకరయ్య, పందుల యాదగిరి, పల్లె భీమారెడ్డి, గుండు నరసింహ, పల్లె గోపాల్ రెడ్డి, బద్దుల సుధాకర్ పల్లె జంగారెడ్డి కుటుంబ సభ్యులు, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి): బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలోని బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ ఆవరణలో



ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో బుల్లియన్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, వేముల రవి, శ్రీజ రమేష్ బుడిగం రాజేష్, ముత్తినేని సైదులు నల్లమల సాయి, లింగయ్య, పి వెంకటేశ్వర్లు ధనమూర్తి బరపటి వెంకటేశ్వర్లు, మణిదీప్, కాశి, నాగయ్య పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**మిర్యాలగూడ, ఆగస్టు 16,(ప్రజాజ్యోతి):**

యాదవ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ యాదవ సంఘం భవనం లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు గుడిపాటి కోటయ్య యాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ పండుగలుసాంప్రదాయానికి ప్రతీక అని శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ఘనత భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన బాధ్యత నేటి తరం మీద ఉన్నదన్నారు. ఉట్లు కొట్టే కార్యక్రమంలో కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు వెలుగుకు జ్ఞానానికి ప్రతీక అని దిగంతాల చీకటి నుండి యుగాంతల వెలుగులోకితీసుకురావడమే ఉట్లు కొట్టేసాంప్రదాయ మన్నారు. ఈకార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గంగుల బిక్షం, పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్నిబోయిన శ్రీనివాస్ యాదవ్, సర్నాల వెంకయ్య యాదవ్, చిమట మదార్ , పొదిల వెంకన్న, కట్టబోయిన నాగార్జున,జంగా లక్ష్మణ్ నడ్డి శివకృష్ణ, జొన్నలగడ్డ సాయి, రమాదేవి వెంకట్, మహేష్ యాదవ్, పార్థసారథి , గోపి, కట్టె బోయిన లక్ష్మణ్, జడ రాములు, నవీన్ కుర్ర శివప్రసాద్, అంజి, గుడిపాటి లలిత, పొదిలి నళిని, మహేశ్వరి, స్వప్న, మంగ, వివేక్ , హర్షిత, కావ్య గణేష్ ,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# మడేలయ్య దేవాలయ ఉత్సవాలు ప్రారంభం

### సీతాలమ్మ, మడేలయ్యా, పోతురాజుల విగ్రహాల ఊరేగింపు

**మునగాల, ఆగస్టు16(ప్రజా జ్యోతి):-**

మునగాల గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక చెరువు గట్టు శివాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రజకుల కుల దైవం శ్రీ సీతాలమ్మ సమేత మడేలయ్య స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి, నూతన దేవాలయం నందు ఆగస్టు 18న సోమవారం ప్రతిష్టించనున్న సీతాలమ్మ, మడేలయ్యా ,పోతురాజుల విగ్రహాలను శనివారం స్థానిక శివాలయం నందు ప్రత్యేక ట్రాక్టర్ పైకి ఎక్కించి మునగాల గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు, ఈసందర్భంగా గ్రామంలోని రజక ఆడపడుచులు తమ ఇంటి ముందుకు వచ్చిన స్వామి వారి విగ్రహాలకు నీళ్లు ఆరబోసి ,పసుపు కుంకుమల పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు తంగెళ్ల నాగేశ్వరరావు , దేవాలయ కమిటీకార్యవర్గ సభ్యులు, మరియు రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# విద్య, వైద్యరంగాలకు ప్రాధాన్యం

## నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

**నిడమనూరు,ఆగస్టు16(ప్రజాజ్యోతి):**



కాంగ్రెస్ ప్రజాపాలనలో విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నిడమానూరు మండలంలోని గుంటిపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని జంగాల గూడెంలోని రూ.5లక్షల ఎస్సీ ఎస్టీలకు చెందిన నిధులతో,గుంటిపల్లిలో రూ.ఐదు లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా ప్రాధమిక పాఠశాల ఆవరణలో రూ.12లక్షల నిధులతో అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యా, వైద్యరంగాలకు ప్రాధాన్యం కల్పిస్తూ, సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. రెండో విడతలో పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు.అనంతరం జంగాల గూడెం ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ స్పందించి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి 63మంది విద్యార్థులున్నా రెండు తరగతులు ఉండడంతో పాఠశాలల్లో అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని "తరగతులు ఐదు...గదులు రెండు" "ప్రజాజ్యోతి కథనం ప్రకారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ , ఉపాధ్యాయులు కలిసి మండలంలోని జంగాల గూడెం ప్రాథమిక పాఠశాలల్లో తరగతులు ఐదు...గదులు రెండు మాత్రమే ఉన్నాయని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి కి పాఠశాల ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేయగా వెంటనే అదనపు తరగతి గదులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.అంతకు ముందు త్రిపురారం మండలకేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అనుముల సుశీల నర్సింహరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ కాఫీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ.. సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 11,176 రేషన కార్డులు పంపిణీ చేశామన్నారు.అర్హత ఉన్న మిగిలిన వారిని గుర్తించి అందజేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో రైతు సంక్షేమం, మహిళా సాధికారత,విద్యార్థులకు వసతులు కల్పిస్తు ప్రతి హామిని నేరవేరుస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ లేకున్నా ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేయడంతో ప్రజా ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేయడానికే పుట్టిందని ఎద్దేవ చేశారు. అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తు ముందుకు పోతున్న కాంగ్రెస్ పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించి రాష్ట్రంలోనే సాగర్ నియోజకవర్గం ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులను శాలువా కప్పీ సన్మానించి, ఇప్పటి నుంచి కార్మికులను ప్రతి నెల వారి బ్యాంక్ అకౌంట్ల ద్వార వేతనాలు అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మహిళకాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాదవి శ్రీనివాస్, త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, దనావత్ భాస్కర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ,రాష్ట్ర యువ నాయకులు వల్లభ్ రెడ్డి,ఐఎన్టీయూసీ అధ్యక్షుడు అంబటి సోమయ్య. మర్ల చంద్రారెడ్డి, కసిరెడ్డి నరేష్, అనుముల వెంకటరెడ్డి, తహశీల్దార్ ప్రమీలా, ఎంపీడీవో విజయ కుమారి, సూపర్ డెంట్ భువనగిరి రమేష్,ముంగిశివ మారయ్య , కొండా శ్రీనివాస్ రెడ్డి , విజయ్ , మట్టా రెడ్డి ,వివేక్ రెడ్డి , గ్రామ నాయకులు పార్టీ అధ్యక్షులు రూపాని కృష్ణయ్య, బొబ్బ రాజిరెడ్డి ,మహమ్మద్ జానీ పాషా, సిరిశాల యాదగిరి, మల్లయ్య ,మల్లేశ్ ,పద్మ ,చెరక శ్రీను, మోసాల శ్రీను,నబ్బం, డీలర్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే ప్రత్యేక గుర్తింపు వస్తుంది..!

**- ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్**



**మిర్యాలగూడ, ఆగస్టు 16,(ప్రజాజ్యోతి):**

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినప్పుడే ఉద్యోగులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ మండల విద్యాధికారి గా అవార్డు అందుకున్న దామరచర్ల ఎంఈఓ బాలాజీ నాయక్ ను తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే ప్రతిభావంతులైన విద్యార్థులు, మెరుగైన సమాజం తీర్చిదిద్దబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి జి యు ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్,కొర్ర కృష్ణకాంత్ నాయక్, ఎంఈఓ లు బాలు నాయక్, వెంకన్న నాయక్, రవి నాయక్, మంగ్యా నాయక్, గౌతం నాయక్,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బీహార్ వాజ్పేయి ఏడవ వర్ధంతి

**కోదాడ టౌన్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):**

కోదాడ, పట్టణంలో డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో అటల్ బీహార్ వాజ్పేయి ఏడవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి ఎనలేని కృషిచేసిన గొప్ప వ్యక్తి అటల్ బీహార్ వాజ్పేయి అని కొనియాడారు.1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించిందని అన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించిందని అన్నారు.ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25ను సుపరిపాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన, రాష్ట్ర నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య, కిషన్ మోర్చా రాష్ట్ర నాయకులు చిట్టిబాబు, జిల్లా నాయకులు కట్కోజు నాగేంద్ర చారి, ఓరుగంటి పురుషోత్తం, మండల అధ్యక్షులు సతీష్, జిల్లా నాయకులు రాధాకృష్ణ, జల్లా జనార్దన్, సుధాకర్ రెడ్డి, చిలుకూరు మండలం ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, మల్లెబోయిన వెంకటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**మునగాల ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):-**

మునగాల: మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖులు కుక్కడపు గౌరీ, మనమరాలు జన్మదినం సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాథలకు వృద్ధులకు, మానసిక వికలాంగులకు, వారి ఆధ్వర్యంలో అన్నదాన



కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం అభినందనీయమని, ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ....! ఇర్కిగూడెంలో బిఎంపి, ఎంఐఎం ల ఆధ్వర్యంలోరిలే నిరాహారదీక్షలు

దామరచర్ల,ఆగస్టు 16, ( ప్రజాజ్యోతి ):- దామరచర్ల మండలం ఇర్కిగూడెం గ్రామ లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిఎంపి, ఎంఐఎం పార్టీల ఆధ్వర్యంలో శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బి.ఎం.పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, ఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్ లు మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు రాట్లేదని,గ్రామపంచాయతీ కార్యదర్శి తరుచూ సెలవులు పెట్టడం జరుగుతున్నదని ఆరోపించారు. అనేక విధాలుగా ఇక్కడి నుండి ఖనిజ సంపద ఇండస్ట్రియల్ సెక్టార్లకు వెళుతుందని, సెక్స్ రూపంలో పంచాయతీకి వచ్చే ఆదాయం ఎటు పోతుందో అర్థం కావట్లేదు అన్నారు. ఈ సమస్యలపై ఎన్నిసార్లు ఆందోళన చేసిన కూడా గ్రామం అభివృద్ధి చెందట్లేదని, అందుకే సమస్య ఉన్నత అధికారులకు తెలిసేంత వరకు రిలే నిరాహార దీక్షను చేపట్టడం జరుగుతుం దన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కోలా కృష్ణ, శిరీసాల సీనయ్య, చెన్నబోయిన వెంకట నరసమ్మ, బుజ్జమ్మ పాల్గొన్నారు.



# రైతు బీమాని తుంగలో తొక్కిన సీఎం రేవంత్ రెడ్డి

### ప్రాజెక్టులపై అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి

### కాంగ్రెస్ హయాములు యూరియా కొరత, అస్తవ్యస్తంగా రైతుల పరిస్థితి

### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

**మఠంపల్లి ఆగస్టు 16 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేదని, ప్రమాదవశాత్తు రైతులు చనిపోతే వారికి ప్రమాద బీమా కింద ఐదు లక్షలు ఇచ్చే ఆ పథకాన్ని తుంగలో తొక్కారని అన్నారు.కనీసం ప్రాజెక్టులపై అవగాహన లేని వ్యక్తి నేడు సీఎంగా ఉండడం తెలంగాణ ప్రజలు దురదృష్టంగా భావిస్తున్నారని అన్నారు.ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజు కూడా పచ్చి అబద్దాలు మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ కాంగ్రెస్ పాలన ఎప్పుడు విడుతుందో అని ఎదురుచూస్తున్నరూ ప్రజలు అంటున్నారు.అమలు కానీ హామీలను కూడా అమలైనట్లుగా పచ్చి అబద్ధాలు మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డిని ఏమనాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు.డబ్బులు సంపాదనలో సీఎం రేవంత్ రెడ్డి కమిషన్ల పర్వంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇద్దరూ కూడా అడ్డు అదుపు లేకుండా సంపాదిస్తున్నారని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా పాత లిఫ్ట్ లని డబల్ రోడ్లన్నీ అధిక వేయాలతో నిర్మిస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు.అప్రజా స్వామికంగా రెండు నియోజకవర్గ సమీక్షా సమావేశాలను హైదరాబాదులో ఏర్పాటు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.లిఫ్ట్ లు, యంగ్ ఇండియా పేర్లతో అత్యధిక వేయాలని పెంచుతూ,డబ్బులు దండుకునే పనిలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉన్నారని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు విషయంలో గతంలో అవినీతి జరిగిందని అవినీతికి మూలకారుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని అన్నారు.అప్పటి సీఎం కేసీఆర్ పుణ్యం వల్లే, నేడు మంత్రిగా ఇంకా ఉన్నారని లేకపోతే, శ్రీకృష్ణ జన్మ స్థలమైన జైల్లో ఉండేవారని ఎద్దేవా చేశారు.ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ



మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, నేరేడుచర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆరిబండి సురేష్,మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్,మాజి సర్పంచ్ నరసింహారాజు,గ్రంథాలయ చైర్మన్ భద్రం రాజు రామారావు,మాజీ ఉప సర్పంచ్ జాల కిరణ్ యాదవ్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లావుల నాగయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుల్లారెడ్డి, ఇస్లావత్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టి జి యు ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతిలాల్ నాయక్.

**మిర్యాలగూడ, ఆగస్టు 16,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణంలో శనివారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతిలాల్ నాయక్ ప్రారంభించారు. దామరచర్ల,మిర్యాలగూడ, నిడమానూరు,త్రిపురారం మండల విద్యాధికారులు బాలాజీ నాయక్, బాలు నాయక్, వెంకన్న నాయక్, రవి నాయక్ లకు సభ్యత్వాన్ని ఇచ్చి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు గిరిజన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిం చడంలో ముందుంజలో ఉంది అని అన్నారు ప్రస్తుతము ఉన్న సమస్యలలోఉపాధ్యాయులకు పదోన్నతుల రిజర్వేషన్ లో అడక్వసి విధానాన్ని రద్దు చేయాలని,అన్ ట్రైన్డ్ ఉపాధ్యాయులకు డేట్ ఆఫ్ అక్వైరింగ్ ను తొలగించాలని,సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.ఉన్నత విద్యాభ్యాసం కోసం జీవో



నెంబర్ 342 ను అమలు చేయాలని,ఉపాధ్యాయులకు డిప్యూటీఈవో, ఎంఈఓ మరియు డైట్ లెక్చరర్స్ పదోన్నతులను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీజీయుఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాణావత్ సైదులు నాయక్, వస్రాం నాయక్ జిల్లా అధ్యక్షుడు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, సూర్యాపేట ప్రధాన కార్యదర్శి కొర్ర బగ్గులాల్ నాయక్, లింగా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

వలిగొండ ఆగస్టు 16 (ప్రజాజ్యోతి న్యూస్):

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు దేశబోయిన సూర్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు .అనంతరం వారు మాట్లాడుతూ యాదవ కులదైవమైన శ్రీకృష్ణభగవానుని జన్మదినం ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నార ు.ప్రతీ సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహి స్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు నోముల మల్లేష్ దేశబోయిన మల్లిఖార్జున్, దేశబోయిన బాలస్వామి ,దేశబోయిన మల్లయ్య,నోముల రాములు,పంతంగి కిష్టయ్య,చెవ్వ బిక్షపతి,సిరికొండ జహంగీర్, నల్ల నర్సింహ,దేశబోయిన పాపులు, నోముల వెంకటేష ్,నోముల శ్రీశైలం, బాలమల్లు, దేశబోయిన మల్లేష్,దేశబోయిన అనిల్,నోముల మల్లేష్,దేశ బోయిన భాను,నోముల నవీన్, అశోక్,బాలరాజు, పాల్గొన్నారు.




# వైద్యం వికటించి గర్భిణీ మహిళ మృతి....

### మృతురాలి శవంతో ఆసుపత్రి ముందు బంధువుల నిరసన

### పరారీలో ఆర్ఎంపీ వైద్యుడు

### పోలీసులు రంగ ప్రవేశం

### అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు

### నిర్వహించిన తుంగతుర్తి ఎస్సై



**తుంగతుర్తి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):**

ఓ ఆర్ఎంపి వైద్యుడు నిర్లక్ష్యంతో చేసిన వైద్యం వికటించి గర్భిణీ మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. బాధితుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సంగెం గ్రామానికి చెందిన విజిత (26) కు మద్దిరాల మండల పరిధిలోని గోరంట్ల గ్రామానికి చెందిన బైగల్ల శ్రీను తో 6 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కాగా వీరికి ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు.ఇటీవల విజిత మూడవసారి గర్భం దాల్చింది. ఈనెల 15న సాయంత్రం కడుపునొప్పి రాగా తుంగతుర్తి మండల కేంద్రంలోని సాయి బాలాజీ ప్రైవేట్ హాస్పిటల్ ను సంప్రదించారు. హాస్పిటల్ వైద్యుడు శ్రీను (ఆర్.ఎం.పి) కొన్ని పరీక్షలు చేయగా బిడ్డ అడ్డంగా ఉందని చెప్పాడు. మృతురాలికి రక్త శ్రావం అవుతుండడంతో మెరుగైన చికిత్స కోసం శనివారం ఉదయం ఖమ్మం లోని పలు ఆసుపత్రులకు స్వయంగా ఆర్ఎంపి వైద్యుడే తన వాహనంలో బాధితులను తీసుకొని తీసుకువెళ్లగా ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో చేర్చుకోలేమని అక్కడి వైద్యులు చేతులెత్తేశారు. దీంతో ఆమె చికిత్స పొందుతూ మధ్యాహ్నం మరణించింది. మృతురాలి బంధువులు మండల కేంద్రంలోని ఆర్ఎంపీ వైద్యుడు చేసిన నిర్లక్ష్యమైన వైద్యం వల్లనే మరణించిందని తమకు న్యాయం జరగాలని కోరుతూ మృతురాలి శవాన్ని హాస్పిటల్ ముందు ఉంచి ధర్నా చేశారు. విషయం తెలిసిన ఆర్ఎంపి వైద్యుడు పరారీలో ఉన్నారు.ఇందుకు బాధ్యులైన ఆర్ఎంపీ వైద్యునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ న్యాయం జరిగేంత వరకు తాము ఇక్కడి నుండి కదిలే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ క్రాంతి కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహారావు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.







## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**మఠంపల్లి ఆగస్టు 16 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని ఉదయము స్వామివారికి అమ్మవార్లకు విశేష అర్చన కార్యక్రమం మరియు విష్ణు సహస్రనామార్చన పారాయణం తీర్థ ప్రసాద వినియోగం ఘనంగా జరిపినారు. మధ్యాహ్న కాలంలో తిరిగి సాయంకాలము ఏడు గంటల 30 నిమిషాల నుండి స్వామివారు ఉట్ల సేవకు బయలుదేరి యాదవులు గ్రామ పెద్దలు దేవాలయ చైర్మన్ ఈవో మరియు గ్రామ ప్రజల సమక్షంలో స్వామి వారికి అత్యంత వైభవంగా పొట్ల సేవా కార్యక్రమం జరిపి స్వామి వారికి తిరిగి తీర్థప్రసాద నిరాజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సింగారపు సైదులు, ఈవో నాగండ్ల శంభి రెడ్డి,గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## పోరాట యోధులను విస్మరించిన మోడీ

### స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదు

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ,**

స్వాతంత్య్ర సంగ్రామంలో ప్రాణాలర్పించిన ఆజాద్ చంద్రశేఖర్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు పేర్లు ప్రధాన ప్రస్తావించకపోవడం శోచనీయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. స్వాతంత్య్ర సంగ్రామంలో కాంగ్రెస్, సీపీఐదీ తిరుగులేని పాత్ర.. ఆర్ఎస్ఎస్ కు స్వాతంత్ర్య సంగ్రామంతో ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఆర్ఎస్ఎస్ ను ప్రధాన మంత్రి మోడీ ప్రశంసించడం సీపీఐ ఖండిస్తోంది.. దేశంలో పేదరికం తగ్గిందని ప్రధాని ప్రస్తావించారు.. అయితే, 50 కోట్ల మంది వరకు బియ్యం, గోధుమలు, ఉచిత రేషన్ కార్డుల ద్వారా ఎందుకు పంపిణీ చేస్తున్నారు అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 అడుగుల మేర కేంద్ర ప్రభుత్వం నిర్మించాలి అని డిమాండ్ చేశారు. 196 టీ–ఎంసీల నీరు నిల్వ చేయాలి.. పోలవరం నిర్వాసితులకు పరిహారం పంపిణీ, ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి అని సీపీఐ రామకృష్ణ కోరారు. ఇక, పోలవరం– బనకచర్ల ప్రాజెక్టులో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం చేసుకుంటే సీపీఐ చూస్తూ ఊరుకోదు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తేల్చి చెప్పారు. పోలవరం– బనకచర్ల ప్రాజెక్టు ఒక అంబక్ ప్రాజెక్ట్.. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించడం సీపీఐ స్వాగతిస్తోంది.. ఆర్టీసీలో 3 వేల బస్సులు కొనుగోలు చేసి మహిళలకు ఉచిత ప్రయాణం సాఫీగా సాగేలా చేయాలి అని కోరారు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ప్రభుత్వ రంగ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి.. అలాగే, ప్రభుత్వ ఆధ్వర్యంలోని కళాశాలలో నాణ్యమైన విద్య బోధించేలా చర్యలు తీసుకోవాలి సీపీఐ రామకృష్ణ డిమాండ్ చేశారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**చండూరు ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**

శ్రీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని చండూరు మండలం శిరిదేపల్లి గ్రామంలో శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో చిన్నారులు చిన్ని కృష్ణులు, గోపికమ్మ ల వేషాధారణలో అలరించారు. ఉట్లు కొట్టే కార్యక్రమంలో యువకులు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు పెద్ద గొల్ల బొల్లం బిక్షమయ్య, బొల్లం సత్తయ్య, బొల్లం ఆంజనేయులు, బొల్లం నాగరాజు, బొల్లం శ్యామ్ సుందర్,బొల్లం నరసింహ, బొల్లం శ్రీను, బొల్లం స్వామీ, బొల్లం అర్జున్, పవన్, కడారి నాగరాజు,చండూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పోలు వెంకటరెడ్డి, శిరిదేపల్లి మాజీ సర్పంచ్ మా రెడ్డి శ్రీదేవి నర్సిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పల్లె లింగయ్య,ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కర్ణాటి సత్తయ్య, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. తదనంతరం ఉట్లు కొట్టిన యువకులను సన్మానిస్తున్న సిద్ధపల్లి మాజీ సర్పంచ్ మా రెడ్డి శ్రీదేవి, చండూర్ మార్కెట్ వైస్ చైర్మన్ పోలు వెంకటరెడ్డి

# నేడు నిడమనూరు మండలంలో ఎమ్మెల్యే జయవీర్ పర్యటన

**నిడమనూరు ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు మండలంలో ఆదివారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వేంపాడులో రూ. 2కోట్ల లతో నిర్మించిన 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్ ఉదయం 10:00 గంటలకు ఎమ్మెల్యే జయవీర్ ప్రారంభించనున్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నున్నారు. అదేవిధంగా నిడమనూరు మండలకేంద్రంలో మధ్యాహ్నం 03:30 గంటలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలల్లో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పాల్గోనున్నట్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు అంకతిసత్యం తెలిపారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజా ప్రతినిధులు ,మాజీ యం.పి.పి ,మాజీ జెడ్పిటిసి ,మాజీ ఎంపిటిసిలు ,డిసిసి నాయకులు ,మాజీ సర్పంచ్ లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు ,మార్కెట్ డైరెక్టర్లు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు ,ఐ ఎన్ టి యు సి నాయకులు ,ముఖ్య నాయకులు ,మహిళా కాంగ్రెస్ , కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

